ISSN:3048-5908 Impact Factor:6.673(SJIF)

సాహిత్య తరంగిణి
(తెలుగు పరిశోధన పత్రిక)

Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.
A Peer-Reviewed Telugu Journal; Volume-3, Issue-3, (July/Aug/Sept), 2026

# కృష్ణగిరి జిల్లా తెలుగు సాహిత్యం, ప్రముఖుల కృషి - పరిశీలన

**ఆర్. ముని చంద్రప్ప**[1]
పరిశోధక విద్యార్థి
క.రా. సా. వి. మైసూరు.

**ఆచార్య ఎం. రామనాథ0 నాయుడు**[2]
తెలుగు శాఖ అధ్యక్షులు
కర్ణాటక రాష్ట్ర సార్వత్రిక విశ్వవిద్యాలయం,
మైసూరు.

Received: 20/07/2026
Article Accepted: 18/08/2026
Published Online: 21/08/2026
DOI:10.53414/Sahithyatharangini.2026.3.3.148

**పరిచయం :**

తమిళనాడు రాష్ట్రంలో 30వ జిల్లాగా ఆవిర్భవించిన కృష్ణగిరి జిల్లాలో తెలుగు మాట్లాడేవారు, తెలుగు సాహిత్యకారులు, తెలుగు సంఘాలు, తెలుగు కళాకారులు ఉన్నారు. భాష ప్రవాహం లాంటిది. పూర్వం ఈ ప్రాంతానికి తెలుగు భాష ఆచార వ్యవహారాల ద్వారా, సంస్కృతి సాంప్రదాయాల ద్వారా, వచ్చిందని తెలుస్తుంది. విజయనగర సామ్రాజ్యం పతనం తర్వాత తెలుగు కవులు, కళాకారులు ఇతర సంస్థానాధీశులను ఆశ్రయిస్తే సామాన్య తెలుగు ప్రజలు దక్షిణాంధ్రలోనూ కర్ణాటకలో బెంగుళూరు, తుమకూరు, కోలారు తమిళనాడులో కృష్ణగిరి, ధర్మపురి, తంజావూరు, వేలూరు జిల్లాలో స్థిరపడ్డారు. ఇప్పటికీ ఈ జిల్లాలో తెలుగువారు ఘననీయమైన సంఖ్యలో ఉన్నారు. కృష్ణగిరి జిల్లాలో తెలుగు ప్రజలు మట్టిలో మాణిక్యం లాంటివారు. ఆనాటి నుండి నేటి వరకు పెళ్లి పత్రికలు ఇతర పత్రికలు తెలుగులోనే అచ్చు వేయిస్తున్నారు. తెలుగు జానపద కళలు ఎన్నో ఈ ప్రాంతంలో సజీవంగా ఉన్నాయి. జానపద సాహిత్యం వాడుకలో ఉంది. పిల్లలు పాటలు, స్త్రీల పాటలు, కథా గేయాలు, హరికథలు, బుర్రకథలు, కోలాటాలు, పండరి భజనలు నేటికీ ప్రదర్శిస్తున్నారు. ఆంధ్రదేశంలో లేని దేవరాటం ( రాచకంబళం అనే కులం వారు యుద్ధంలో గెలిచి వచ్చిన వీరులను ఊరేగిస్తూ వారి ముందు ఆడే ఆట) సేవయాటం (దేవుని ముందు విచిత్రమైన భంగిమలతో ఆడే ఆట) వంటి జానపద కళలు ఇక్కడ తెలుగువారిలో ఉన్నాయి. ఈ కళలన్నీ తెలుగువారి ప్రదర్శిస్తున్నప్పటికీ తమిళ కళలుగా ప్రచారం పొందుతున్నాయి. కృష్ణగిరి జిల్లాలో పురుషులే కాకుండా స్త్రీలు కూడా తెలుగు సాహిత్యం కోసం కృషి చేస్తున్నారు.

**కీలక పదాలు :** భాష, సంస్కృతి, ఆచార వ్యవహారాలు, కళాకారులు

ISSN:3048-5908 Impact Factor:6.673(SJIF)

సాహిత్య తరంగిణి

(తెలుగు పరిశోధన పత్రిక)

Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.

A Peer-Reviewed Telugu Journal; Volume-3, Issue-3, (July/Aug/Sept), 2026

**కృష్ణగిరి జిల్లాలో తెలుగు వారి ఉనికి :**

కృష్ణగిరి జిల్లాలో స్థిరపడిన తెలుగు వారి పూర్వీకులు ఇక్కడికి ఎంతో ప్రాచీన కాలం నుండి వస్తూ పోతూ ఉండేవారు. కొన్ని కొన్ని సంవత్సరాల తర్వాత ఇక్కడికి వచ్చి స్థిరనివాసం ఏర్పరచుకున్నారు. అన్ని కులాలకు చెందిన తెలుగువారు ఇక్కడికి వచ్చిన తర్వాత అన్ని వసతులు కల్పించుకున్నారు. తెలుగు వారందరూ బ్రతుకుతెరువు కోసం ఉద్యోగాల కోసం ఎన్నో కుటుంబాలు వలస వచ్చేవారు. కృష్ణగిరి జిల్లాలో స్థిరపడిన తెలుగు వారి భాష, వేషాలు రైతుల సంస్కృతి సాంప్రదాయాలు ఒక్కో కులం ఒక్కొక్క రీతిగా ఉన్నాయి.

తమిళనాడులో ఉన్న తెలుగు ప్రజల్లో వారి పిల్లలలో తెలుగు భాషా సంస్కృతుల సంరక్షణ అభివృద్ధి కి కృషి చేయాలని కొన్ని పోరాటాలు సమావేశాలు కూడా జరిగాయి. తెలుగు మాతృభాషగా ఉన్న ప్రజలకు తెలుగు నేర్చుకోవడానికి సహజమైన హక్కు ఉందని ఇది ఇతర వాశీయులకు వ్యతిరేకం కాదని చర్చలు జరిగాయి. తెలుగు ప్రజలు భాషా సాంస్కృతిక రంగాలలో పాల్గొని భాష యొక్క గొప్పతనాన్ని వివరించారు. తమిళనాడులో స్థిరపడిన తెలుగువారు చెన్నైలో 47వ ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవం ఆంధ్ర రాష్ట్ర స్వర్ణోత్సవంలో పాల్గొన్నారు. **“కమ్మనైన తెలుగు భాష కలనైనా మరవద్దు”** అనే మన ఉద్యమ గీతాన్ని తమిళ దేశంలో తెలుగు వారు పాడారు.

తెలుగు, తమిళ, కన్నడ భాషలు ఒకదానికొకటి పరస్పర సంబంధాన్ని కలిగి ఉన్నాయి. కాకతీయుల కాలంలోనే తెలుగులో వచ్చిన రంగనాథ రామాయణం, తమిళంలో వచ్చిన కంభరామాయణం ఒకదానిపై ఒకటి ప్రభావం చూపాయని వాదన ఉంది. తమిళనాడు ముఖ్యమంత్రి స్వర్గీయ జయలలిత గారు ఒకానొక సందర్భంలో పత్రిక ముఖంగానే కంబర్ తెలుగువాడని ప్రకటించారు. ప్రాచీన విశిష్ట భాషకు సంబంధించిన ప్రతిపత్తి 3000 సంవత్సరాల చరిత్ర ఉన్న తెలుగు భాషా సాహిత్యాలు వస్తున్నాయి వాటిని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరి పైన ఉన్నది.

తెలుగు భాష ఇతర భాషలతో కూడా సంబంధం కలిగి ఉంది. తెలుగు భాషా ఉద్యమ ఆవిర్భావంలో తెలుగు భాష పట్ల కొంత చైతన్యం కలుగుతుంది. ప్రతి ఒక్కరు వారి వారి తల్లి భాషను వారు కాపాడుకోవాలి. ఇక్కడి తెలుగువారు రాజ్య పరిపాలన సభలు గ్రామపంచాయతీ సభలలో గర్వించదగిన స్థానాలు కలిగి ఉన్నారు. ఉదాహరణకు రాజారామ్ నాయుడు, దామోదర్ , కోదండరామయ్య, బి.వెంకటస్వామి మొదలైన తెలుగువారు శాసనమండలి సభ్యులుగా ఉన్నారు.

ISSN:3048-5908 Impact Factor:6.673(SJIF)

సాహిత్య తరంగిణి

(తెలుగు పరిశోధన పత్రిక)

Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.

A Peer-Reviewed Telugu Journal; Volume-3, Issue-3, (July/Aug/Sept), 2026

వీరు జన్మతః తెలుగు వారే. వేరే జిల్లాలలో తెలుగులో చదువుకొని అవకాశాలు లేవు కానీ తిరుత్తని, వేలూరు, క్రిష్ణగిరి, హోసూరు ప్రాంతాలలో తప్ప ఇతర ప్రాంతాలలో ఉండే తెలుగు పిల్లలకు మాతృభాష బోధన అవకాశం లేదు. స్థానిక ప్రభుత్వ మద్దతు తక్కువగుట చేతనే తెలుగు విద్య ఇక్కడ సన్నగిల్లుతుంది.

**తెలుగు సాహిత్యం, ప్రముఖుల కృషి:**

**కోదండరామయ్య**

తెలుగు భాష కోసం కోదండరామయ్య చివరి ఊపిరి ఉన్నంతవరకు పాటుపడ్డారు. ఇలాంటి మహానుభావుల చరిత్రను భాషాభిమానులు జీవిత చరిత్రను తెలుసుకోవలసిన అవసరం ఎంతైనా వుంది. క్రిష్ణగిరి జిల్లాలో తెలుగు మాట్లాడే వారి గ్రామాలకు కాలినడకన వెళ్లి అక్కడి ప్రజల జీవనశైలిని, ప్రజల సమస్యల్ని గమనించేవారు. ఆంధ్ర భాషా సంస్కృతల వ్యాప్తికి వాటి పరిరక్షణకు కంకణం కట్టుకొని రాత్రింబవళ్లు నిరంతరం కృషిచేసిన మహా మనిషి ఆయన బహుముఖ ప్రజ్ఞావంతుడు, రాజకీయంలోనూ సారస్వతరంగంలోనూ, ప్రజాసేవలను అందరికీ అవకాశం కల్పించేవారు. ఆయన కృషి చేసిన రంగాలు అనంతం. సమాజసేవకుడు, రచయిత, విమర్శకుడు పలు ప్రాంతాలలో నివసించే రాష్ట్రేతర ఆంధ్రులను భాష సంస్కృతి హక్కుల కొరకు పోరాడిన యోధుడు. అంతకుమించిన మంచి అధ్యాపకుడు. ఆంధ్ర రాష్ట్రంలో తెలుగు ప్రాంతాలను విలీనం చేయాలని ఉద్యమం చేపట్టి తన ఉపాధ్యాయ వృత్తికి రాజీనామా చేసి, ప్రజల మన్ననలు పొందిన మహానుభావుడు. తమిళనాడు శాసనసభకు అభ్యర్థిగా పోటీ చేసి నెగ్గి శాసనసభలో సభ్యుడిగా ఉండి క్రిష్ణగిరి ప్రాంతంలో అనేక సేవలందించిన నాయకుడు కోదండరామయ్య. ఈయనని తెలుగు ప్రజలు గురువుగారు అని గౌరవభావంతో వ్యవహరించేవారు.

కోదండరామయ్య తెలుగు భాష మీద ఉన్న అభిమానంతో శ్రీకృష్ణదేవరాయల చరిత్రను సమ(గంగా రాయాలని ఆదర్శ సార్వభౌముడు శ్రీకృష్ణదేవరాయలు అనే గ్రంథాన్ని ఆరు విభాగాలుగా రచించారు. శ్రీకృష్ణదేవరాయల కుటుంబం, వంశాదిక్యం, యుద్ధ విజయం, భక్తి దేవరాయకం కార్యములు సాహిత్య పోషణములు పరిపాలనము అని ఆరు భాగాలుగా విభజించారు. కోదండరామయ్య కేవలం సాహిత్య ప్రియులు మాత్రమే కాదు, గొప్ప రాజకీయ నాయకుడు కూడా ప్రజల కష్టాలు, ప్రజల సమస్యలు, భాషా సమస్యలు కళ్లారా చూశారు. వీటిని చక్కదిద్దాలంటే శాసనసభలో సభ్యుడు కావాలని,

ISSN:3048-5908 Impact Factor:6.673(SJIF)
సాహిత్య తరంగిణి
(తెలుగు పరిశోధన పత్రిక)
Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.
A Peer-Reviewed Telugu Journal; Volume-3, Issue-3, (July/Aug/Sept), 2026

ప్రభుత్వంతో మాట్లాడి ప్రజలకు సదుపాయాలు చేయాలని శాసనసభ సభ్యుడిగా నిలబడాలని నిర్ణయించుకున్నారు. శాసనసభలో సభ్యత్వం కావాలంటే ప్రజల సహకార సహాయ అభిమానాలు అవసరం అని 1962లో హోసూర్ తాలూకా ఉద్దనపల్లి నియోజకవర్గంలో శ్రీ కోదండ రామయ్య గారి స్వతంత్రంగా అభ్యర్థిగా పోటీ చేశారు. ప్రచారం చేశారు. కానీ పరాజయం పొందారు. ధైర్యంతో మళ్ళీ 1967లో తన నియోజకవర్గం లో పోటీ చేశారు. ఈసారి నేతృత్వం స్వతంత్ర పార్టీలు సీటు దొరికింది. అందులో శాసనసభ్యులు గవర్నమెంట్ నిర్మించిన తాత్కాలిక సభాపతి అధ్యక్షత వహించి సభాపతి ఎన్నికలు నిర్వహించారు. శాసనసభలో సభ్యుడిగా నియమితులై హోసూర్ ప్రాంతాన్ని అభివృద్ధి చేశారు. ప్రజల సమస్యలను తెలుసుకుని వారికి అండగా నిలిచారు. తమిళనాడులో తెలుగును రెండో అధికారభాషగా చేయాలని ఎంతో పట్టుదలతో కృషి చేశారు. తెలుగు భాషాభివృద్ధికి హైదరాబాదులో జరుగుతున్న ఆంధ్ర సరస్వత పరీక్షలు హోసూరు సమితి ద్వారా 1964 నుండి హోసూర్లో కూడా జరిపిస్తూ వచ్చారు. ఈ పరీక్షలలో ఎందరో తెలుగు విద్యార్థులు ఉత్తీర్ణులై ఉపాధ్యాయ వృత్తిలో స్థిరపడ్డారు. 1984 నుండి శారీరకంగా అనారోగ్యంతో ఉండి కూడా విశ్రాంతి తీసుకోవాలని డాక్టర్ గారు తెలియజేశారు. అంతర్జాతీయ తెలుగు సంస్థ సమావేశంలో పాల్గొనడానికి హోసూరు నుండి మద్రాస్ మీదుగా జూన్ 4వ తేదీ ఉదయం హైదరాబాదు చేరుకున్నారు. తెలుగువారి సమస్యలను చర్చించడానికి సమావేశానికి కొందరితో మాట్లాడటానికి చరవాణి వద్దకు వెళ్లి కూర్చున్నారు. చరవాణి చేతికి తీసుకొని **తెలుగు తెలుగు** అని కలవరిస్తూ తెలుగు భవనంలోనే చెరువు వద్ద కుప్పకూలి పోయారు. అంతర్జాతీయ తెలుగు సంస్థ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ శివరామమూర్తి గారు ఆయనను వెంటనే ఉస్మానియా జనరల్ ఆసుపత్రికి తీసుకొని వెళ్లారు. డాక్టర్ చూసి రెండు గంటల ముందే ఆయన కాలం చేశారని తెలిపారు.

**బి. వెంకట స్వామి**

హోసూర్ ప్రాంతంలో మూడుసార్లు తన నియోజకవర్గంలో గెలిచి, ప్రజలకు అనేక సేవలందించారు. కోదండరామయ్యకి ప్రియ శిష్యులు. తెలుగు భాష కోసం కోదండరామయ్యగారిలాగే ఆయన అడుగుజాడల్లో నడిచారు. తెలుగు భాష కోసం కృషి చేశారు. తెలుగు ప్రజల కోసం ఈయన నిరంతరం పాటుపడ్డాడు.

**ఎం. సురేఖ**

ISSN:3048-5908 Impact Factor:6.673(SJIF)
సాహిత్య తరంగిణి
(తెలుగు పరిశోధన పత్రిక)
Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.
A Peer-Reviewed Telugu Journal; Volume-3, Issue-3, (July/Aug/Sept), 2026

సురేఖ గారికి కోదండరామయ్య గారు స్వయానా పెదనాన్న అవుతారు. ఈవిడ ఎంపీ చేశారు. తెలుగు భాష అంటే వీరికి ఎనలేని మక్కువ. తెలుగులో విశేష పాండిత్యం సంపాదించారు. కోదండ రామయ్య గారి అడుగుజాడల్లో నడిచారు. ఆయా ప్రాంతాలలోని పెద్దల్ని, యువతను కలుసుకొని వారిలో తెలుగు భాషాభిమానాన్ని పెంపొందించారు. అన్ని కార్యక్రమాలలో పాల్గొని ఎంతో ఉత్సాహంతో కృషి చేసేవారు. తెలుగు సమితి పరంగా సమావేశాల్లో పాల్గొని, ప్రసంగించి తెలుగు భాషాభిమానాన్ని చాటుకున్నారు. హోసూరు తాలూకాలో తెలుగును కాపాడుకోవాలని ఊరూరా తిరిగి, తెలుగు ప్రజల్లో చైతన్యాన్ని పెంచేవారు. కృష్ణగిరి జిల్లాలో తెలుగు భాష వికాసం కోసం వెలుగునిచ్చే సంస్థ ఒకటి ఆవిర్భవించడం చాలా గర్వకారణం అని తెలుగు భాషకు భవిష్యత్తును కల్పించవలసిన బాధ్యత భావితరాలపైన ఆధారపడి ఉందని మాతృభాషను మరిచిపోతే మన ఉనికికే ప్రశ్నార్థకమవుతుందని తెలుగు భాష ఉద్యమం ఇలాగే కొనసాగాలని సురేఖ గారు తెలిపారు.

**రంగారెడ్డి**

కోటికొక్కరు కోదండ రామయ్య గారు అని రంగారెడ్డి గారు అన్నారు. ఇతను ప్రభుత్వ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా పనిచేసి పదవీ విరమణ పొందాడు. తెలుగు భాష కోసం పోరాడి సేవలందించినటువంటి వ్యక్తి. హోసూరు ఆంధ్ర రాష్ట్రంలో కలపాలని తెలుగు భాషాభిమానులు సమితి కార్యకర్తలు పోరాటాలు చేశారు. తెలుగును బ్రతికించడానికి ఈ ప్రాంతంలో తన వంతు పాటుపడ్డారు. తెలుగు భాషా సంస్కృతి సంప్రదాయాల గురించి శాసనాలు, చారిత్రక పరిశోధనలు, గ్రంథాలను, పుస్తకాలను సేకరించి తమ పాఠశాలలో విద్యార్థులకు అందించి చదవమని వారిలో ఆసక్తిని పెంచి భాష కోసం కృషి చేశారు. తెలుగు భాషకు న్యాయం జరపాలని తెలుగు సమితిపరంగా ఎన్నో సమావేశాలలో పాల్గొని కృషి చేశారు. అక్షరాలకు ఎంతో శక్తి ఉందని దాన్ని తెలుగు రచయితలు గుర్తించాలి. సాహిత్య చైతన్యాన్ని తెలుగువారిని తెలుగు భాష సాహిత్యాల దిశగా మళ్ళించాల్సిన బాధ్యత తెలుగు రచయితలపైన ఉందని వ్యక్తపరిచారు.

**ఎం. వెంకట రమణప్ప**

మా తెలుగు తల్లి తెలుగు సాంస్కృతిక సామాజిక సేవా సంస్థలు ప్రధాన కార్యదర్శిగా ఉండి, తెలుగు సమితికి ఎంతో సేవలందించారు. మా తెలుగు తల్లి సంస్థను బెంగళూరు మహానగరంలో లక్షలాది తెలుగు ప్రజల ఆదరాభిమానాలతో సహాయ సహకారాలతో ముందుకు నడిపినటువంటి వ్యక్తి

ISSN:3048-5908 Impact Factor:6.673(SJIF)
సాహిత్య తరంగిణి
(తెలుగు పరిశోధన పత్రిక)
Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.
A Peer-Reviewed Telugu Journal; Volume-3, Issue-3, (July/Aug/Sept), 2026

వెంకటరమణప్ప. ప్రతినెల తెలుగు పాఠశాల శివాజీ నగర్ లో వారి బృందంతో కృషి చేశారు. ఈ సంస్థ ప్రారంభం నుండి తెలుగు భాషను కాపాడుకోవాలని ఉద్దేశంతో మనోభావంతో ముందడుగు వేశారు. ప్రతినెల సాహిత్య సాంస్కృతిక ఇష్టా గోష్టి కార్యక్రమాలు చేపట్టారు. ఈ సంస్థ ద్వారా సాహిత్య సంస్కృతిక పోటీలు పర్వదిన వేడుకలు, విహారయాత్రలు చేపట్టారు. ఈ సంస్థ తెలుగు పాఠశాలలో చదువుతూ ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులను ప్రతియేటా ఐదు మందిని దత్తత తీసుకొని, వారి చదువు కోసం ఆర్థిక సహాయం చేసేవారు. రెండు సాహిత్య సాంస్కృతిక వికాసం కోసం విజ్ఞాన సంఘం, రెడ్డి జన సంఘం, ఆంధ్ర మహాసభ తెలుగు మిత్రులు తెలుగు పాఠ్య సంఘం, లాంటి ప్రముఖ తెలుగు సంస్థలతో సంబంధాలు కలుపుకొని అభివృద్ధి కార్యక్రమాలు చేశారు. తెలుగు మీడియం మాధ్యమంలో 7 నుండి 10వ తరగతి వరకు పబ్లిక్ పరీక్షల్లో అత్యున్నత ర్యాంకులు సాధించిన వారికి ప్రథమ, అద్వితీయ బహుమానాలు మీరు స్వయంగా వారి డబ్బుతో అందించేవారు. వీరిని రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ చేతుల మీదుగా జాతీయ అవార్డు రాష్ట్రీయ అవార్డు పొందారు. వీరు ప్రస్తుతం తెలుగు సాంస్కృతిక సమితిలో గ్రంథాలయాన్ని ఒక వ్యవస్థలో ఉంచి నిర్వహిస్తున్నారు.

**లక్ష్మీనారాయణయ్య**

ఆంధ్ర సాంస్కృతిక సామితి అధ్యక్షులు కోదండ రామయ్య మరణం తర్వాత సమితి బాధ్యతలు చేపట్టి ఆ ప్రాంతంలో ఉన్న పాఠశాలలను సందర్శించి ఉపాధ్యాయుల సాధక బాధలను తెలుసుకొని వాటిని పరిష్కరించారు. ప్రభుత్వ కార్యాలయాల పైన తెలుగులో వ్రాయించారు. భాషాభివృద్ధికి వీరు ఎంతగానో కృషి చేశారు. ఊరూరు ప్రచారాలకు కూడా వెళ్లేవారు. సరిహద్దు ప్రాంతంలో ఉన్న తెలుగు భాష వారికి తెలుగు భాషను అభ్యసించే అవకాశాలు కల్పించారు. తెలుగు భాషను కాపాడుకోవాల్సిన పరిస్థితి వస్తుందని ఏనాడు అనుకోలేదని దుఃఖించారు.

**కె. గోపీనాథ్**

మాతృభాష తెలుగు కాబట్టి తెలుగు భాషకు ఎంతగానో కృషి చేసిన వ్యక్తి. తెలుగును తీసివేయకూడదు అని మాతృభాషను కాపాడు కోవడం కోసం పోరాడారు. కోదండరామయ్యగారిని తండ్రితో సమానంగా భావించేవారు. మద్రాస్ శాసనసభలో మీరు తెలుగులో మాట్లాడారు. అప్పుడు శ్రీమతి జయ లలిత గారు ముఖ్యమంత్రిగా ఉండి ఈయన భాష పై చూపిన అభిమానం వల్ల ఆమె కూడా అందరి సమక్షంలో తెలుగులో మాట్లాడి వారి సమస్యలను పరిష్కరించారు. కృష్ణగిరి జిల్లాలో

ISSN:3048-5908 Impact Factor:6.673(SJIF)
సాహిత్య తరంగిణి
(తెలుగు పరిశోధన పత్రిక)
Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.
A Peer-Reviewed Telugu Journal; Volume-3, Issue-3, (July/Aug/Sept), 2026

తెలుగు భాషా సంస్కృతిలో సంరక్షణ కోసం సేవలందించిన మహాదాత ఎమ్మెల్యే గోపీనాథ్ గారు ఒకరు. శాసనసభ దాకా తెలుగు సమస్యను తీసుకువెళ్లి చర్చించారు. శాసనసభలో తెలుగు తల్లి పేరును ప్రమాణ స్వీకారం చేయడం అభినందించాల్సిన విషయం. తెలుగు వారి నాయకుడిగా రాష్ట్ర స్థాయికి ఎదిగారు. జయలలిత గారు గెలిచిన తర్వాత నెట్బంధు తమిళం అనే మార్పును తెచ్చి తెలుగు భాషను పూర్తి తీసివేశారు తెలుగువారికి ఈ సంఘటన చాలా విషాదకరం.

**అగరం వసంత్**

అగరం వసంత్ గారు కృష్ణగిరి జిల్లా తెలుగు రచయితల సంఘం కార్యదర్శిగా పనిచేస్తున్నారు. తెలుగు రచనలు రచించి, తెలుగు మాటలకు యాస మాండలిక పదాలలో ఎంతో ఆసక్తికరంగా కథలు, పాటలు, రచించి ప్రచురించేవారు. కవిత్వం రాయడం చదవడంలో ఉండే ఆనందం పరవశం కవిత్వాభిమానులకే తెలుసు అని వసంత్ గారు చెప్పారు. ప్రతి సంవత్సరం కవితా సంకలనములు పేరుతో ఒక పుస్తకాన్ని ప్రచురిస్తారు. తెలుగు సాంస్కృతిక సమితిలో హాజరైన కొందరు రచయితలను ఉత్తేజ పరిచి, సాహిత్య విలువలను పెంపొందించేవారు. మీరు ఆటాడుకుందాం రా అనే పుస్తకంలో చిన్ననాటి ఆటలను తెలియజేస్తూ బాల్య జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. హోసూరు ప్రాంతంలో బస్తీ దగ్గర తెలుగు రచయితల సంఘాన్ని ఏర్పాటు చేసి, కొంతమంది రచయితలను తయారు చేశారు. హోసూర్లో పాటు కృష్ణగిరి జిల్లా తమిళనాడులోని తెలుగు ప్రాంతాలలో తెలుగు భాష సంస్కృత పరిరక్షణలో భాగంగా తమ వంతు కృషి చేశారు. మైనారిటీ భాషలు మాతృ భాషకు దూరమవుతున్నారని బాధపడ్డారు.

**ముగింపు**

కృష్ణగిరి జిల్లాలోని ఈనాటి తెలుగు భాష స్థితిగతులు తెలుగు ప్రజల తీరిచేనులు నిర్బంధ తమిళ భాష బోధన తమిళనాడు ప్రభుత్వం ప్రవేశపెట్టిన తర్వాత కొన్ని లక్షల మంది తెలుగు విద్యార్థుల భవిష్యత్తు ఊహించలేని స్థితిలోకి వెళ్లిపోయింది ఈ భాషను బ్రతికించాలని శ్రీ కోదండరామయ్యగారి ఎంతో కృషి చేశారు భాషా సేవా స్ఫూర్తితో ఆంధ్ర సాంస్కృతిక సమితిని స్థాపించి తెలుగు ప్రజల హృదయాల్లో సృష్టి రత్నం ఏర్పరచుకున్నారు కోదండరామయ్య గారు స్థాపించిన సమితి ప్రముఖులందరూ అభినందించారు. అందులో మండల బుద్ధ ప్రసాద్ గారు, ఏ. రాధాకృష్ణ గారు, డా.

ISSN:3048-5908 Impact Factor:6.673(SJIF)

సాహిత్య తరంగిణి
(తెలుగు పరిశోధన పత్రిక)

Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.
A Peer-Reviewed Telugu Journal; Volume-3, Issue-3, (July/Aug/Sept), 2026

జి. రంగనాథ్ గారు, బెంగళూరు విశ్వవిద్యాలయం, విశ్రాంత ఆచార్యులు తంగిరాల వెంకట సుబ్బారావు గారు, కర్ణాటక రాష్ట్ర సార్వత్రిక విశ్వవిద్యాలయం. తెలుగు శాఖ అధ్యక్షులు ఆచార్య ఎం. రామనాథం నాయుడు గారు పలువురు కృష్ణగిరి జిల్లాలో సందర్శించి తెలుగు భాషను కృషి చేస్తున్నటువంటి భాషాభిమానులను వీరు ప్రశంసించి అభినందించారు.

భారతదేశంలో తెలుగువారి స్థానం ఎక్కడ ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం మన ప్రాంతం వారికి ఏం చేస్తున్నది మన రాష్ట్రంలో మన కృష్ణగిరి జిల్లాలో తెలుగువారు ఎక్కువగానే ఉన్నారు ఈ సమితి స్థాపనలు మొట్టమొదటి ముఖ్యమైన వ్యక్తి శ్రీ కోదండరామయ్య గారు కాబట్టి ఆయన కృషి లేకపోతే ఈ సమితి లేదని చెప్పవచ్చు తెలుగు భాష పై అభిమానంతో పరిపూర్ణ మనసుతో భాషా స్ఫూర్తితో ప్రజల హృదయాలలో చరణ నివాసం ఏర్పరచుకున్నారు చివరికి ఎంతో శ్రమించి కాలాన్ని వెచ్చించి కడుసుందరంగా మీ తెలుగు భాష సమితిని తీర్చిదిద్దారు కోదండ రామయ్య గారి కుటుంబ సభ్యులు వంశస్థులు అందరూ సహకరించి ఈ సమితినిస్థాపించి పెంచి పోషించి చిరకాలం వెలుగొందాలని వారు ఆశించారు.

**ఆధార గ్రంథాలు**

కోదండ రామయ్య, శతజయంతోత్సవ సంస్మరణ సంచిక 2017 మద్రాసు
మా తెలుగు తల్లి, ప్రథమ వార్షికోత్సవ సంచిక ప్రచురణ 2004 మద్రాసు
పంచ తెలుగు మహాసభల ప్రత్యేక సంచిక ప్రచురణ 1975 తమిళనాడు వారు మద్రాసు
అగరం వసంత్, కవితలు జనవరి 2016 హోసూరు.
కోదండరామయ్య సంక్షిప్త జీవితం 19 84 జూలై 2000, హోసూరు.